# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 30 | పేజీలు: 5 | వెల: రూ.4/- | సోమవారం 22 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


### బాలికపై సామూహిక అత్యాచారం..
## నలుగురు అరెస్ట్

రాంచీ: సెప్టెంబర్ 21 (నమస్తే ఉదయం) నలుగురు వ్యక్తులు బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధిత యువతి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. జారండ్‌లోని గొడ్డా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 17 ఏళ్ల బాలిక బోరిజోర్‌లోని బంధువుల ఇంటికి చేరుకున్నది. శు క్రవారం స్థానిక సంతకు ఆమె వెళ్లింది. ఈ సందర్భంగా ఆ యువతికి ఒక వ్యక్తి పరిచయమయ్యాడు. కాగా, బాలికను మభ్యపెట్టిన ఆ వ్యక్తి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ అతడి ముగ్గురు స్నేహితులు కలిశారు. నలుగురు కలిసి ఆ యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.

## గాజులరామారంలో
# అక్రమ నిర్మాణాల కూల్చివేత




**అక్రమ నిర్మాణాల కూల్చివేత.. తీవ్ర ఉద్రిక్తత**

**రంగంలోకి దిగిన హైడ్రా, రెవెన్యూ అధికారులు**

**రూ.4500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా**

**వంద ఎకరాలకు పైగా ఆక్రమణలో ఉన్నట్లు గుర్తింపు**

**కూల్చివేతలను అడ్డుకుంటున్న స్థానికులు, భారీ బందోబస్త్**

**ఆందోళనల మధ్యే కొనసాగుతున్న కూల్చివేతలు**

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (నమస్తే ఉదయం)

హైదరాబాద్ నగరంలోని గాజులరామారంలో ఆదివారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వందల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఉక్కుపాదం మోపింది. భారీ పోలీస్ బందోబస్తు మధ్య బుల్డోజర్లతో రంగంలోకి దిగి, అక్రమ కట్టడాలను కూల్చి వేయడం ప్రారంభించింది. ఈ చర్యలను స్థానికులు తీవ్రంగా ప్రతిఘటించడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్ప డింది. గాజుల రామారంలోని సర్వే నంబర్ 397 పరిధిలో సుమారు 100 ఎకరాలకు పైగా అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని కొందరు కబ్జాదారులు ఆక్రమించారు. ఈ భూమి విలువ బహిరంగ మార్కెట్‌లో దాదాపు రూ.4500 కోట్లు ఉ ంటుందని అధికారులు అంచనా వేశారు. కబ్జాదారులు ఈ స్థలంలో 60 నుంచి 70 గజాల చిన్న ప్లాట్లు చేసి, ఒక్కో ఇంటిని సుమారు రూ.10 లక్షలకు విక్రయించినట్లు హైడ్రా దృష్టికి వచ్చింది. దీనిపై అందిన ఫిర్యాదులతో

..మిగతా 2లో



## తెలంగాణకు భారీ
# వర్ష సూచన

**పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్!**

**ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో వానలు**

**నేడు 12 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ**

**గంటకు 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (నమస్తే ఉదయం)

తెలంగాణ రాష్ట్రంలో రానున్న రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావం కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపింది. కొన్ని జిల్లాల్లో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం, ఇవాళ ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. వీటితో పాటు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, కామారెడ్డి జిల్లాల్లోనూ భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉ ందని పేర్కొంది. ఈ జిల్లాలన్నింటికీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షంతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు కూడా వీస్తాయని అధికారులు హెచ్చరించారు. ఇక, రేపు సైతం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని వివరించింది. ఈ జిల్లాలకు కూడా ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపునకు
# మేం వ్యతిరేకం

**మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

సూర్యాపేట, సెప్టెంబర్ 21 (నమస్తే ఉదయం)



ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపునకు తాము వ్యతిరేకమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పాలకవీడు మండలం జవహర్ జాన్ పహాడ్ ఎత్తిపోతల పథకం పనులను ఉత్తమ్ కుమార్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ' ఆల్మట్టి డ్యాంపై సుప్రీంకోర్టులో కేసు నడుస్తోంది. నేను రేపు స్వయంగా ఢిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచడానికి

..మిగతా 2లో

# నేటి నుంచి కొత్త చరిత్ర మొదలు

**దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్': ప్రధాని మోదీ**

**నవరాత్రుల తొలి రోజు నుంచే కొత్త రేట్లు అమలు**

**భారీగా తగ్గనున్న నిత్యావసరాలు, ఇతర వస్తువుల ధరలు**

**అమల్లోకి రానున్న 5%, 18% రెండు శ్లాబుల కొత్త జీఎస్టీ విధానం**

**పేదలు, మధ్యతరగతి వర్గాలకు రెట్టింపు ప్రయోజనం**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (నమస్తే ఉదయం)

దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీపికబురు అందించారు. నవరాత్రుల తొలి రోజైన నేటి నుంచి దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానుందని ప్రకటించారు. కొత్తగా అమలవుతున్న జీఎస్టీ సంస్కరణల వల్ల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయని, ఇది ప్రజలకు ఒక 'పొదుపు పండగ' అవుతుందని ఆయన అభివర్ణించారు. దేశ చరిత్రలో నూతన అధ్యాయానికి ఇదే నాంది అని స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం జాతిని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి రావడం వల్ల ప్రజలు తమకు ఇష్టమైన వస్తువులను తక్కువ ధరలకే సులభంగా కొనుగోలు చేయవచ్చని ప్రధాని తెలిపారు. "ఇది ప్రతి భారతీయుడికి ఒక జీఎస్టీ పొదుపు పండగలాంటిది," అని ఆయన అన్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు నిర్ణయం వల్ల ముఖ్యంగా

..మిగతా 2లో



# ఇది నా మరణ వాంగ్మూలం

**మాజీ డీఎస్పీ నళిని సంచలన లేఖ**

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (నమస్తే ఉదయం)

మాజీ డీఎస్పీ నళిని సంచలన లేఖ విడుదల చేసారు. సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్టింగ్ ఇప్పుడు వైరల్ అవుతోంది. తన అనారోగ్యంపై మరణ వాంగ్మూలం అంటూ ఆమె పోస్ట్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో చోటు చేసుకున్న పరిణామాలను గుర్తు చేసుకున్నారు. సీఎం రేవంత్ తనకు సాయం చేస్తానని చెప్పిన అంశాన్ని గుర్తు చేసారు. పోరాటంలో తనకు నిలువెల్లా గాయాలు అయ్యాయని పేర్కొన్నారు. ఈ

..మిగతా 2లో



# సూపర్‌గా గెలిచాం

**ఆసియా కప్‌లో టైటిల్ ఫేవరేట్‌గా బరిలోకి దిగిన భారత జట్టు జైత్రయాత్ర కొనసాగుతున్నది. గ్రూప్ దశలో అజేయంగా ఉన్న టీమ్‌ఇండియా.. సూపర్-4లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను ఈ టోర్నీలో రెండోసారి ఓడించి ఫైనల్ దిశగా ముందడుగు వేసింది. భారత ఫీల్డింగ్ వైఫల్యాలతో గత మ్యాచ్ కంటే ఈసారి ప్రత్యర్థి ఎదుట కాస్త పోరాడగలిగే లక్ష్యాన్ని నిలిపిన పాక్.. బౌలింగ్‌లో మాత్రం తేలిపోయింది. అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ విధ్వంసకర ఆటతో పాక్ బౌలింగ్‌ను బెంబేలెత్తించారు. ఈ మ్యాచ్‌లోనూ భారత్ 'నో షేక్ హ్యాండ్' విధానాన్నే కొనసాగించింది.**






శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న ఎం భీమ్ రెడ్డి

## శ్రీశ్రీశ్రీ కురుమూర్తి ఆలయ శాశ్వత ధర్మకర్త రామ్ భూపాల్‌ని కొత్తకోట మండల సీనియర్ నాయకులు ఏం భీమ్ రెడ్డి శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న భీమ్ రెడ్డి

కొత్తకోట, సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం) అమావాస్య సందర్భంగా శ్రీశ్రీశ్రీ కురు మూర్తి స్వామిని కొత్తకోట మండల సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు బాదం వెంకటేష్ , నాగశెట్టి ఎం శివ లు దర్శించుకున్నారు.అనంతరం అమ్మపురం సంస్థానాధిషులు మాజీ ఎమ్మెల్యే రాజా సోమ్ భూపాల్ కుమారుడు కురుమూర్తి ఆలయ శాశ్వత ధర్మకర్త రామ్ భూపాల్‌ని చిన్న చింతకుంట మండలం అమ్మపురం గ్రామంలో ఆయన స్వగృహంలో మూల్ల మల్ల భీమ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.



శ్రీ కురుమూర్తి ఆలయ శాశ్వత ధర్మకర్త రామ్ భూపాల్ తో ఎం భీంరెడ్డి



కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పాలకుర్తి లో నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

## కొండా లక్ష్మణ్ భాపూజీ జీవితం భావి తరాలకు ఆదర్శం

### ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి

జనగామ, సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం): ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతిని సందర్భంగా ఆదివారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు మేడారం సుధాకర్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలకమ్మ వారి వెంకటేశ్వర్ల అధ్వర్యంలో బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన స్థలం వద్ద ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ భాపూజీ జీవిత కాలం అంతా కుల, వర్గ ప్రాంతీయ ఆధిపత్యాలకు వ్యతిరేక పోరాటాలతో కొనసాగిందని, దేశ స్వాతంత్ర ఉద్యమం తోపాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమంలో పోరాడిన కొండ లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ మేడారపు సుధాకర్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, పోపా జిల్లా సహాయ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య, గ్రామ మాజీ ఉపసర్పంచ్ రమేష్,పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వర్లు,విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, కాటబత్తిని సోమేశ్వర్, చిలుకమారి ఉప్పలయ్య, చిదురాల నాగన్న, వైట్ల పుండరీకుడు, పొన్నాల వీరయ్య, చిలుకమారి శ్రీధర్, ఈగ శ్రీను, కూరపాటి రాజు, జిల్లా ప్రకాష్, ఎనగందుల శ్రీనివాస్,మార్గం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది నా మరణ వాంగ్మూలం

మొదటి పేజీ తరువాయి...

లేఖ తన వీలునామా / మరణ వాంగ్మూలంగా పేర్కొనటంతో సంచలనంగా మారింది. మాజీ డీఎస్పీ నళిని సోషల్ మీడియా వేదికగా సంచలన లేఖ విడుదల చేసారు. తెలంగాణ ఉద్యమ పోరాటం వల్ల తనకు నిలువెల్లా గాయాలే అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ నొప్పిని భరిస్తూనే 12 ఏళ్ల అజ్ఞాత వాసంలో ఉన్నానని వాపోయారు. మహర్షి దయానందుని దయవల్ల ఆధ్యాత్మిక మార్గం ఎంచుకుని, అందులోనే వేద యజ్ఞ పరిరక్షణ సమితి స్థాపకురాలుగా ఎదిగానని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తనకు సహాయం చేస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆరు నెలల తర్వాత తన పిటిషన్ పొజిషన్ కనుక్కుంటే చెత్త బుట్ట పాలైందని తెలిసిందని అన్నారు. తన ఆఫీస్ కాపీని మళ్లీ స్కాన్ చేసి పంపానని తెలిపారు. ఆ విషయంపై ఇప్పటి వరకు స్పందన లేదని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో నళిని ఓ విజ్ఞప్తి చేశారు. తాను చనిపోయిన తర్వాత ఎవరూ కూడా సస్పెండెడ్ ఆఫీసర్ అని రాయవద్దని....రిజైన్డ్ ఆఫీసర్, కవయిత్రి, యజ్ఞ బ్రహ్మ అని తనను సంభోదించాలని అంటూ పోస్ట్ చేశారు. దీంతో, అసలు నళని ఆరోగ్య పరిస్థితి ఏంటనేది చర్చగా మారింది. నళిని ఎలాంటి ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారనే అంశం పైన ఆరా తీస్తున్నారు. నళిని తన లేఖలో తన ఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్‌గా ఉందని... ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్‌లో ఉన్నానని చెప్పుకొచ్చారు. 3 రోజుల నుండి నిద్ర లేదని... రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నానని వివరించారు. 25 ఏండ్ల క్రితమే తన శరీరం నాన్ స్టెరాయిడల్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్స్‌కు సెన్సిటివ్‌గా మారిపోయిందని వివరించారు. తాను చనిపోయాక అంటే పోస్టుమస్ అవార్డులు, రివార్డులు ఇవ్వడానికి బయలుదేరే రాష్ట్ర నాయకులకు ఒక వినతి..అంటూ... బ్రతికుండగా తనను పట్టించుకొని రాజకీయ లబ్ధి కోసం న పేరును వాడుకోవద్దని పేర్కొన్నారు. ఇప్పుడు ఈ పోస్టింగ్ వైరల్ అవుతోంది.



## ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపునకు మేం వ్యతిరేకం

మొదటి పేజీ తరువాయి...

వ్యతిరేకంగా వాదనలు వినిపిస్తాను. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. వారి హయాంలోనే కూలిపోయింది. తప్పు చేసిన ఎవరినైనా వదిలిపెట్టం. తుమ్మిడిహెట్టి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. కృష్ణా, గోదావరి నది జలాల్లో తెలంగాణకి రావాల్సిన వాటా కోసం ఏ రాష్ట్రంతో నైనా పోరాడుతాం. కృష్ణా, గోదావరి నది జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగింది' అని పేర్కొన్నారు.



## వట్టి నాగులపల్లిలో బతుకమ్మ సంబరాలు

నార్సింగి, సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం) నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టి నాగులపల్లి లో బతుకమ్మ సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి. వట్టి నాగులపల్లి గ్రామానికి చెందిన మహిళలు విజయలక్ష్మి, లావణ్య, మాదేవి, అశ్విని, వనిత, ఈరామణి, రాజేశ్వరి, లభి ప్రతి ఏడాది నిర్వహించుకునే బతుకమ్మ ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా ఆటపాటలతో నిర్వహించారు.

## ఈ నెల 23న జనగామలో మెగా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

### డిపార్ట్మెంట్ ఆప్త ఆయుష్, వేద ఆయుర్వేద పంచకర్మ ఫిట్నెస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వైద్య శిబిరం

జనగామ, సెప్టెంబర్ 21 (నమస్తే ఉదయం) : పదవ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లా కేంద్రం లోని శ్రీ సాయిరాం కన్వెన్షన్ హాల్లో ఈ నెల 23న మంగళవారం ఉదయం 10 గంటలకు డిపార్ట్మెంట్ ఆప్త ఆయుష్, వేద ఆయుర్వేద పంచకర్మ ఫిట్నెస్ శాఖలు సంయుక్తంగా మెగా ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నందున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆయుష్ ఆయుర్వేద డాక్టర్లు మమత, అంజిరెడ్డి లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడ నొప్పి, నడుము నొప్పి, మోకాళ్ళ నొప్పులు, చర్మ సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నందున రోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గాజులరామారంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

మొదటి పేజీ తరువాయి...

అధికారులు అప్రమత్తమయ్యారు.

ఈ నేపథ్యంలో శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టర్, హైడ్రా ఉన్నతాధికారులు స్వయంగా ఈ ప్రాంతాన్ని సందర్శించి, ఆక్రమణల తీవ్రతను పరిశీలించారు. ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. దీనిలో భాగంగానే ఆదివారం ఉదయం నుంచే భారీ భద్రత నడుమ కూల్చివేతలను మొదలుపెట్టారు.అయితే, తమ ఇళ్లను కూల్చివేస్తుండటంతో స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో హైడ్రా సిబ్బంది, పోలీసులు వారిని నిలువరించి బలవంతంగా పక్కకు తప్పించారు. స్థానికుల ఆందోళనలు, నిరసనల మధ్యే అధికారులు కూల్చివేతలను కొనసాగిస్తున్నారు. ఈ ఆపరేషన్‌తో గాజులరామారం ప్రాంతంలో టెన్షన్ వాతావరణం నెలకొంది.

## నేటి నుంచి కొత్త చరిత్ర మొదలు

మొదటి పేజీ తరువాయి...

పేదలు, నూతన మధ్యతరగతి వర్గాలకు రెట్టింపు ప్రయోజనం కలుగుతుందని మోదీ పేర్కొన్నారు. ఈ సంస్కరణలు సామాన్యులు, రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) , మధ్యతరగతి కుటుంబాలు, మహిళలు, యువతకు ప్రత్యక్షంగా మేలు చేస్తాయని ఆయన వివరించారు. 'జీఎస్టీ 2.0'గా పిలుస్తున్న ఈ కొత్త విధానంలో పన్నుల నిర్మాణాన్ని సరళీకరించారు. దీని ప్రకారం 5 శాతం, 18 శాతం చొప్పున రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. కేవలం అత్యంత విలాసవంతమైన, హానికరమైన వస్తువులపై మాత్రమే అదనంగా 40 శాతం పన్ను విధిస్తారు. సెప్టెంబర్ 4న ప్రభుత్వం ప్రకటించిన ఈ రేట్ల తగ్గింపు, 2017 జులైలో జీఎస్టీని ప్రవేశపెట్టిన తర్వాత జరిగిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా నిలుస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంపూర్ణ ఏకాభిప్రాయంతో 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ సంస్కరణలకు ఆమోదముద్ర పడింది. ఈ నిర్ణయం కేంద్ర, రాష్ట్రాల మధ్య ఉన్న సహకార స్ఫూర్తికి నిదర్శనమని ప్రధాని మోదీ నొక్కిచెప్పారు. కొత్త పన్నుల విధానం వల్ల వస్తువులు చౌకగా మారడంతో పాటు పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందని, అంతిమంగా భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## జూరాలకు కొనసాగుతున్న వరద

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం)కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి విడుదలవుతున్న వరద నీటితో జూరాల వద్ద కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.గత వారం రోజుల నుంచి కృష్ణానదీకి వరద ప్రవాహం పెరుగుతుండటంతో ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాన్ని పరిగణలోకి తీసుకుని జూరాలకు అధికారులు ఎప్పటికప్పుడు నీటి విడుదలను సమీక్షించి దిగువకు విడుదల చేస్తున్నారు. ఆదివారం సాయంత్రానికి జూరాలకు 2,20,000 క్యూసెక్కులకు చేరుకుంది. దీంతో అధికారులు 29 గేట్లు తెరిచి 2,01,405 క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 317.940 మీటర్ల స్థాయిలో 8.493 టీఎంసీలను నిల్వ చేసుకుని విద్యుదుత్పత్తి కోసం 24,351 క్యూసెక్కులు, నెట్టెంపాడుకు 750, భీమా లిఫ్ట్ కు 650 క్యూసెక్కులు, జూరాల ఎడమ కాలువకు 1030 క్యూసెక్కులు, కుడి కాలువకు 580 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ సీఎం జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా దంపతులను సన్మానిస్తున్న నాయకులు



కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు, సన్మానాలు, కేక్ కటింగులు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం) గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం గద్వాల్ నియోజకవర్గ వ్యాప్తంగా మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ దవాఖానల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ, విద్యార్థులకు పుస్తకాలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, సతీమణి బండ్ల జ్యోతి పాల్గొని కేక్‌ను కట్ చేశారు. హాజరైన నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు అభిమాన నేతను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భగవంతుడి ఆశీస్సులు, ప్రజల అండదండలతో నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం గద్వాల మున్సిపాలిటి కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ జానకీరామ్ సాగర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేక్‌కట్‌చేసి వారిమధ్య జన్మదిన వేడుకలు జరుపుకొన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం యువ నాయకుల ఆధ్వర్యంలో అందుల పాఠశాలలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు.

### 101కొబ్బరికాయలు సమర్పించిని ర్యాలంపాడు గ్రామస్తులు

ధరూర్ : ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ధరూర్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలంపాడు గ్రామ సమీపంలో గుట్ట మీద ఉన్న శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు గ్రామ ప్రజలతో కలిసి 101 కొబ్బరికాయలు స్వామి వారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెట్లు నాటి హరితహర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ధరూర్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం గద్వాల అభివృద్ధి కోసం పరితపించే వ్యక్తి మనందరి ప్రియతమ నాయకుడు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అని, గద్వాల నియోజకవర్గం లో ఎన్నో వేల ఎకరాలకు సాగునీరు అందించిన జల ప్రదాత, నిత్యం ప్రజల కోసం పరితపించే నిఖార్సైన మట్టి బిడ్డ ఎమ్మెల్యే బండ్ల అని అలాంటి నాయకుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఎన్నో పదవులు అధిరోహించాలని, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు చిట్టెం పురుషోత్తం రెడ్డి, తిమ్మ రెడ్డి, అంపన్న ,బండ్ల విజయసింహ రెడ్డి,నర్సింహులు గౌడ్, రంగన్న గౌడ్,రంగ రెడ్డి, వెంకట్రామ్ రెడ్డి,రాముడు, బాలు, దౌలన్న, శ్రీనివాస్ రెడ్డి, బతుకన్న, రాజు, అశోక్, గ్రామస్థులు, యువకులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, సతీమణి జ్యోతి, మారుడు సాకేత్ రెడ్డి



శ్రీ జోగులాంబ అమ్మ వారి ని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి దంపతులు

## జోగులాంబ ఆలయంలో ఎమ్మెల్యే చండీహెూమం

అలంపూర్, సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం) అష్టాదశ శక్తిపీఠాలలో ఐదో శక్తిపీఠమైన శ్రీజోగులాంబ బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృషమోహన్ రెడ్డి దంపతులు ఆదివారం సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీజోగులాంబ ఆలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కుటుంబ సమేతంగా చండీహెూమాన్ని నిర్వహించారు. అంతకుముందు ఆలయ నిర్వాహకులు, ఆలయ అర్చకులతో కలిసి పుర్ణకుంభంతో స్వాగతం పలికారు. గణపతికి, జోగులాంబ సమేత బాల బ్రహ్మేశ్వర స్వామికి పంచామృతాలతో అభిషేకం, శ్రీచక్ర అర్చనలను నిర్వహించారు. అనంతరం యాగశాల మండపంలో గణపతి, చండీహెూహాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల మాట్లాడుతూ...ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడేవిధంగా అనుకూల పరిస్థితులు ఏర్పడాలని ఆయన ఆకాంక్షించారు.



ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆలయంలో పూజలు చేసిన నాయకులు

## ఎమ్మెల్యే బండ్ల జన్మదినం సందర్భంగా ఆలయాల్లో నాయకుల పూజలు

కేటిదొడ్డి, సెప్టెంబర్21(నమస్తే ఉదయం)మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేటిదొడ్డి మండల సీనియర్ నాయకులు ఉరుకుందు ఆధ్వర్యంలో గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు మాట్లాడుతు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల్ నియోజక వర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ రఘుకుమార్ శెట్టి, నాయకులు వెంకన్న గౌడ్, రాజేష్, టీచర్ గోవిందు, వెంకటాపురం గోపి,యుగంధర్ గౌడ్, ఆంజనేయులు, హరి ప్రసాద్ గౌడ్, గోవిందరెడ్డి, ఆంజనేయులు, హెచ్ వీరేష్, డి వీరేష్,డి నారాయణ, తిమ్మారెడ్డి,గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవి నాయక్, మేఘనాథ్ నాయక్,కృష్ణ కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ యువజన సంఘం 49 వ వార్షికోత్సవంలో మాట్లాడుతున్న వ్యవస్థాపకులు జేబీ రాజు

## భారత రాజ్యాంగం అందరిది, రక్షించుకుందాం

- అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకుడు డాక్టర్ జె.బి.రాజు
- హైదరాబాద్ లో అంబేద్కర్ యువజన సంఘం 49వ వార్షికోత్సవ సదస్సు
- సంవత్సరం పొడవునా భారత రాజ్యాంగం పై అవగాహన సదస్సులు నిర్వహించాలి
- తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.అవిలయ్య పిలుపు

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (నమస్తే ఉదయం) : ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి సర్వోన్నత రాజ్యాంగాన్ని అందించిన గొప్ప ఆధునిక భారత సృష్టికర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ జేబి.రాజు అన్నారు. శనివారం రాత్రి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.అవిలయ్య అధ్యక్షతన హైదరాబాద్ లోని అబిడ్స్ సూర్యాలోక్ కాంప్లెక్స్ పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కార్యాలయంలో భారత రాజ్యాంగం పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జేబీ రాజు, మాస్టర్ జీ, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, నిజాం కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ డి.తిరుపతి, పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ సిహెచ్.బాలకృష్ణ, టిఎస్ఏవైఎస్ సీనియర్ నాయకులు సి.ఎల్.యాదగిరి, రాజ్యాంగం అంజన్న, నిజాం ఆసుపత్రి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ నాయకురాలు కె.సుశీల మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఒక్కరికి అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.అవిలయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం పొడవునా భారత రాజ్యాంగం పై అవగాహన సదస్సులు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. పాలకులు భారత రాజ్యాంగంలోని సంక్షేమ ఫలాలు అందరికి అందించేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం హైదరాబాద్ నూతన కమిటీ అధ్యక్షుడిగా బాపన్ పల్లి చెన్నేశ్వర్ (రాజు), ఉపాధ్యక్షుడిగా చిట్యాల జహంగీర్, ప్రధాన కార్యదర్శిగా శాడ ఆంజనేయులు, కోశాధికారిగా తూడి పరశురాములు, సహాయ కార్యదర్శిగా సి.రాజయ్య లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఏవైఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్రె సత్యనారాయణ, సెక్రటరీ జనరల్ బి.నాగరాజు, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ కిరణ్, సెక్రెటరీ జితేందర్, టిఎస్ఏవైఎస్ భద్రాద్రి కొత్తగూడెం కో ఆర్డినేటర్ కొమ్ము సురేందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పాడైన దృశ్యాన్ని చూపిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు

## రోడ్డు బాగు చేయండి.. లేదా పన్నులు వాపస్ ఇవ్వండి..!

ధరూర్, సెప్టెంబర్21(నమస్తే ఉదయం)అధికారులు ట్యాక్స్ వసూళ్లపై ఉన్న శ్రధ ప్రజలకు రోడ్ల సదుపాయాలు కల్పించే విషయంలో చూపించటం లేదంటూ కేడిదొడ్డి, ధరూర్ మండలానికి చెందిన వాహనదారులు ఆదివారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ధరూర్ మండలం జాంపల్లి శివారులో రాయచూర్ రహదారి మీద భారీ గుంత ఏర్పడటంతో గుంత ముందు వాహనదారులు బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాహనదారులు మాట్లాడుతూ ధరూర్, రాయచూర్ జాతీయ రహదారి పై నిత్యం వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగుతున్నాయని, జాంపల్లి శివారులో జాతీయ రహదారిపై భారీ గుంత ఏర్పడిన రోడ్డు అభివృద్ధి చేయాలని అనేక మార్లు ప్రజాప్రతినిధులకు, ఆర్ అండి బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని ఆరోపించారు. వర్షపు నీటితో డొంగు వద్ద ఏర్పడి గోతి కారణంగా చాలా మంది ప్రమాదాలకు గురువుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు బాగా లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వాహనదారులు వాపోయారు. రోడ్డుపై వాహనం నడపాలంటేనే భయం వేస్తుందన్నారు. మరోవైపు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదని పోలీసులు ఫైన్‌ల రూపంలో జరిమానాలు కట్టిస్తున్నారన్నారు. జీఎస్టీలు, రోడ్డు టాక్స్ కడుతున్నాము కానీ, అసలు రోడ్లే సరిగా లేవని వారు ఆరోపించారు. ముందుగా రోడ్లు నిర్మించి.. తరువాత ఫైన్ లు వసూలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి జాతీయ రహదారి పై ఏర్పడిన గుంతలను మరమ్మతులు చేయాలని వేడుకున్నారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో కొండాపురం గాజుల కృష్ణారెడ్డి, జాంపల్లి నరసింహులు , కొండాపురం తెలుగు రవి, అల్లపాడు కొండన్న, రవి, పద్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేజీబీవీ విద్యార్థులకు ప్లేట్లు వితరణ

గట్టు, సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం)గట్టుమండలంలో యువ నాయకులు గాజుల సంతోష్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు పి రామకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం కేజీబీవీలో 400 మంది విద్యార్థినిలకు ప్లేట్లు అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాట్టారు. అనంతరం గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి. కృష్ణ, పి హనుమంతు రెడ్డి, చంద్ర శేఖర్, తెలుగు తిమ్మప్ప, గోరంట్ల గోవిందు,మిర్త్రీ లక్ష్మన్న , బొజ్జన్న, డోల్ వెంకటేష్, సిద్దయాల్ ఈరన్న, గాజుల ప్రాణేష్, ఈరన్న, మీసాల బజారి, సొంపురం తిమ్మప్ప, రాయపురం గోవిందు, నర్సింహులు, నవీన్ చారి, నర్సింహులు వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాలకు పోటెత్తిన భక్తులు

గద్వాల జిల్లా ప్రతినిధి(కేటిదొడ్డి) సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం) మహాలయ అమావాస్య సందర్భంగా కేటిదొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్నికి భక్తులు పోటెత్తారు. మహాలయ అమావాస్య సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అఖండ భజనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ఈఓ పురేందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### కన్నుల పండువగా స్వామీ వారి కళ్యాణోత్సవం

మహాలయ అమావాస్యను పురస్కరించుకుని ఆదివారం కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం కన్నుల పండువగా కొనసాగింది. తెల్లవారుజామున ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం ప్రాతఃకాల పూజలు, అభి షేకం, దీక్షా హెూమం, శాంతిహెూమం, పూర్ణాహుతి, చక్ర స్నానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంత రం అలివేల మంగ సమేత లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహామంగళ హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రథోత్సవ కార్యక్రమాని నిర్వహించారు. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో ధరూర్, కేటిదొడ్డి మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలతోపాటు అన్నదానం నిర్వహించారు.

## నేటి ప్రజావాణి రద్దు

### ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్



జనగామ, సెప్టెంబర్ 21 (నమస్తే ఉదయం): జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం,(అడ్మినిస్ట్రేషన్) పరిపాలన కారణాల వల్ల సోమవారం నిర్వహించే ప్రజా వాణి రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని మాత్రమే రద్దు చేసినందున, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ కోరారు.



## శ్రీఅలివేలు మంగమ్మ ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేత

గద్వాల జిల్లా ప్రతినిధి (కెటిదొడి) సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం) కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంటా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో నిర్మిస్తున్న శ్రీ అలివేలు మంగప్ప ఆలయానికి నిర్మాణానికి దాతలు విరాళాలు అందజేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం రాయచూరు జిల్లా అవిష్పాడు గ్రామానికి చెందిన భక్తుడు సెంట్రింగ్ రంగప్ప రూ.5.50,000 నగదును విరాళాలుగా అందజేశారు. ముందుగా దాత సెంట్రింగ్ రంగప్ప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వారిని శేష వస్త్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ హరిహర క్షేత్రంలో

# నేటి నుంచి శ్రీ దేవీ శరన్నవరాత్రులు



రాజేంద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం (హరి హర క్షేత్రం)

బుద్వేల్, సెప్టెంబరు 21(నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయం (హరిహర క్షేత్రం)లో సోమవారం నుంచి ప్రారంభం కానున్న శ్రీ దేవీ శరన్నవరాత్రి దసరా మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఆశ్వీయుజ శుద్ధ పౌద్యమి నుంచి దశమి వరకు ఈ నవరాత్రులు ఉంటాయన్నారు. అందులో బాగంగా ఈ నెల 22న సోమవారం శ్రీ పార్వతీదేవి అమ్మవారి అలంకరణలో, 23న మంగళవారం శ్రీ మంగలగౌరీ దేవీ అమ్మవారు. 24న బుధవారం శ్రీ బాల త్రిపురసుందరీదేవిగా, 25వ తేదీన గురువారం శ్రీ గాయత్రీదేవిగా, 26వ తేదీ శుక్రవారం శ్రీ లలిత త్రిపుర సుందరీదేవీ అమ్మవారిగా, ఈ నెల 27 శనివారం శ్రీ అన్నపూర్ణదేవిగా, 28వ తేదీ ఆదివారం శ్రీ మహాలక్ష్మీ దేవి అమ్మవారిగా, 29వ తేదీ సోమవారం శ్రీ సరస్వతీదేవీ అమ్మవారిగా భక్తులకు అమ్మవారు దర్శనమిస్తారన్నారు. అదే రోజు సాయంత్రం 7గుటలకు దేవాలయం అవరణలో దాండియా కార్యక్రమం ఉంటుందన్నారు.30న మంగళవారం శ్రీ దుర్గాదేవీ అమ్మవారిగా, అక్టోబరు 1వ తేదీన బుధవారం శ్రీ మహిషాసుర మర్ధినిదేవీగా, అక్టోబరు 2వ తేదీన గురువారం శ్రీ రాజరాజేశ్వరీ దేవీ అమ్మవారిగా దర్శనం ఇచ్చి పూజలు అందుకోనున్నారు. అదే రోజున విజయ దశమి పండుగను నిర్వహిం చడం జరుగుతుందని దేవాలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ నెల 30న దుర్గాష్టమి సందర్భంగా స్త్రీల సామూహిక కుంకుమార్చన దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 30న ఉదయం 10:30 గంటల నుంచి స్త్రీల సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరుగుందని నిర్వాహకులు తెలిపారు. అక్టోబరు 2వ తేదీన గురువారం విజయదశమి వేడుకలు ఉంటాయన్నారు. ఉదయం 5 గంటలకు జగన్మాత శ్రీ పార్వతీ దేవీ అమ్మవారి నగర సంకీర్తన, పల్లకీ సేవ కార్యక్రమాలు ఉం టాయన్నారు. సాయంత్రం అమ్మవారికి ఊంజల సేవ, శమీపూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.





అత్తాపూర్ గోశాలలో నాయకులు..

గోశాలలో బిజేపీ నాయకులు కాడెం సుధాకర్

## పితృ అమావాస్య సందర్భంగా గోశాలలో పూజలు

బుద్వేల్, సెప్టెంబరు 21 (నమస్తే ఉదయం) : పితృ అమవాస్య సందర్భంగా ఆదివారం అత్తాపూర్ గోశాల వద్ద భక్తులు అవులకు అహారాన్ని తినిపించి తమ భక్తిని చాటుకున్నారు. ఆదివారం పితృ అమవాస్య కావడంతో అవులకు ఆహారం పెడితే తమ పెద్దలకు ఆహారం పెట్టినట్లు భక్తులు బావించి గోశాల ల వద్ద ఉన్న అవులకు ఆహారంగా గడ్డి, అరటి పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాడెం సుదాకర్, స్థానిక యువకులు బి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీగూడ విజేత టాలెంట్ స్కూల్ వద్ద బతుకమ్మ సంబరాలు

**లక్ష్మీగూడ విజేత టాలెంట్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న విద్యార్థినీలు, ఉ పాధ్యాయునీలు, స్థానిక నాయకులు.చిత్రంలో ప్రిన్సిపాల్ కె. జయరాజు ను చూడవచ్చు.**
**- బుద్వేల్, నమస్తే ఉదయం**





మార్కండేయ నగర్ లో ఎంగిలి పువ్వు బతుకమ్మ తో మహిళలు

## మార్కండేయ నగర్‌లో ఘనంగా ఎంగిలి పువ్వుల బతుకమ్మ సంబురాలు



బతుకమ్మ తో వర్కాల రాధిక

బుద్వేల్, సెప్టెంబరు 21 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు మొదలయ్యాయి. తీరొక్క పూలతో అంగరంగ వైభవంగా తీర్చిదిద్దిన బతుకమ్మలు కొలువుదీరాయి. తొలిరోజు ఎంగిలి పువ్వు పండుగను సంబురంగా ప్రారంభమయ్యాయి. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను అలంకరించారు. సాయంత్రం బతుకమ్మలను ఒకేచోటకు చేర్చి ఉయ్యాల పాటలతో హోరెత్తించారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ బతుకమ్మల చుట్టూ తిరుగుతూ కోలాహలంగా పండుగను జరుపుకున్నారు. ఆడపడుచుల ఆటపాటలు... సంప్రదాయ నృత్యాలతో కాలనీలు హోరెత్తాయి.

### మార్కండేయ నగర్ లో...

మార్కండేయ నగర్ లో తొలిరోజు ఎంగిలి పువ్వుల పండుగను సంబురంగా జరుపుకున్నారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆడి పాడారు. ప్రసున లక్ష్మి, రాధిక, సునీత, స్వప్న, బాలమణి, ఆధ్యా, ద్రీవీ, నిర్మల, అమృతమ్మ, సంధ్య లు పాల్గొన్నారు.

# స్కేటింగ్ క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్









ఎస్ కె ఎస్ స్కేటింగ్ పోటీలలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, కోచ్ శంకర్, నాయకులు

శంషాబాద్, సెప్టెంబరు 21 (నమస్తే ఉదయం) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎస్.కె.ఎస్. స్కేటింగ్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన మహబూబ్‌నగర్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులు చేస్తున్న అద్భుతమైన రోలర్ స్కేటింగ్‌ను ఆసక్తిగా తిలకించారు. అనంతరం, పోటీలలో తమ ప్రతిభను కనబరిచి మొదటి, రెండు, మూడు స్థానాలను గెలుచుకున్న క్రీడాకారులకు ఆయన మెడల్స్, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శంకర్, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. స్కేటింగ్ వంటి క్రీడల ద్వారా పిల్లలు మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం

## నేటి నుండి శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

**పద్మశాలిపురం శ్రీశ్రీ దుర్గాభవాని మాత ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం: ఆలయ వ్యవస్థాపకులు ఏపీ చారి**



కొలువుదీరిన అమ్మవారు

రాజేంద్రనగర్, సెప్టెంబర్17 (నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పద్మశాలిపురం సాయికాలనీలో కొలువై ఉన్న శ్రీశ్రీ దుర్గాభవాని మాత ఆలయంలో ఈనెల 22వ తేదీ అశ్వీయుజ శుద్ధ పాడ్యమి నుండి వచ్చేనెల 2వ తేదీ దశమి వరకుశ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.ఒక్కో రోజు ఒక్కో విధంగా అమ్మవారిని విశేష అలంకారాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేయనున్నారు.ప్రతిరోజు ఉదయం దేవి అవతారాలు అభిషేకం సాయంత్రం మహా హారతి,నీరాజనం, మంత్రపుష్పం,మహా ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు వివరించారు.నవరాత్రుల్లో భాగంగా ఈనెల 26వ తేదీన సామూహిక మహాలక్ష్మి కుంకుమార్చనలు,29న సోమవారం అక్షరాభ్యాసాలు,30వ తేదీ మంగళవారం శ్రీదుర్గా చండీ హోమం,వచ్చే నెల రెండవ తేదీ గురువారం విజయదశమి సందర్భంగా ఆలయంలో సాయంకాలం జమ్మీపూజ నిర్వహిస్తామన్నారు. భక్తులందరూ అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

### విశేష అలంకారాలు..

మొదటిరోజు బాలా త్రిపుర సుందరీ దేవిగా,రెండవ రోజు శ్రీగాయత్రీ దేవిగా,మూడవరోజు శ్రీఅన్నపూర్ణాదేవి గా,నాలుగో రోజు శ్రీకాత్యాయని దేవి,ఐదవ రోజు శ్రీమహాలక్ష్మిదేవి,ఆరవ రోజు శ్రీలలితాదేవి,ఏడవ రోజు శ్రీగౌరీదేవి ఎనిమిదవ రోజు శ్రీమహా సరస్వతిదేవి,తొమ్మిదవ రోజు శ్రీదుర్గాభవాని మాత,పదవ రోజు శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా, 11వ రోజు శ్రీరాజరాజేశ్వరి దేవిగా అలంకరించి ప్రత్యేక నైవేద్యాలతో అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు.

# చిన్నతనంలోనే అమ్మా, నాన్నను కోల్పోయిన అభాగ్యుడు

**బాబాయ్ పిన్ని సహకారంతో పట్టుదలతో చదువుల వైపు**

**ప్రభుత్వ కోటాలో నాగర్ కర్నూల్ మెడికల్ కాలేజీలో మెడిసిన్ సీటు..**

**రూ.25 వేలు ట్యూషన్ ఫీజు ఈ నెల 22 నాలుగు గంటల లోపు చెల్లిస్తే సీటు ఖాయం**

**సహకారాన్ని కోరుతున్న కుటుంబ సభ్యులు.**

**వంశీకృష్ణను ఆదుకుందాం రండి**

**సాయం చేయాలనుకునేవారు o91 9100518302 ఫోన్ పేకు చేయగలరు.**



వంశీ కృష్ణ

రాజేంద్రనగర్, సెప్టెంబరు 21 (నమస్తే ఉదయం) : పుట్టిన మూడు సంవత్సరాలకే తల్లిదండ్రులను కోల్పోయాడు.. బాబాయిలు, పిన్ని లు ఆ లోటు తెలియకుండా పెంచారు.. ప్రభుత్వ పాఠశాలల సహకారంతో చక్కగా చదువుకున్నాడు.. డాక్టర్ గా ఎదగడమే తన జీవిత లక్ష్యం అనుకున్నాడు. తన అంకితభావంతో ఎం బీ బీ ఎస్ ముంగిట వరకు చేరుకున్నాడు. కానీ పేదరికం అతన్ని ఇంకొక్క అడుగు ముందుకు కదలనివ్వకుండా పరీక్ష పెట్టింది. దాతలు సహకరిస్తే ఆ గీతను దాటి ముందుకు వెళ్తాడు. డాక్టర్ గా సమాజానికి ఉపయోగపడతాడు. అతని పేరు వంశీకృష్ణ. జిల్లేడు చౌదరిగుడా మండలం చెగిరెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన ఈ యువకుడి తల్లిదండ్రులు చిన్నతనంలోనే చనిపోయారు. అప్పటినుంచి ఈ కుర్రాడినే తమ కొడుకుగా భావిస్తూ తమ్ముడు భీమయ్య, యాదమ్మ దంపతులు, రమేష్, అనసూయ దంపతులు తమ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఇతడికి ఏ లోటు లేకుండా చదివించారు. ఒకటి నుంచి నాలుగో తరగతి వరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఈ కుర్రాడు ఐదు నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ గురుకుల సొసైటీలో చదువుకున్నాడు. ఎలాగైనా ఎంబీబీఎస్ లో సీటు సంపాదించేందుకు పట్టదలతో కష్టపడ్డ యువకుడు. మొత్తానికి ప్రభుత్వ కోటాలో అవకాశాన్ని అందుకోగలిగాడు. లక్షలు కోట్లు వెచ్చించే ఎంబీబీఎస్ సీటును ప్రభుత్వ కోటాలో ఉచితంగా అందుకోగలిగాడు. ఇక్కడే అసలు సమస్య మొదలైంది.

### పరీక్ష పెట్టిన పేదరికం :

ఎంబీబీఎస్ కు సంబంధించిన పరీక్షను అవలీలగా దాటిన ఈ యువకుడికి పేదరికం మరోసారి పరీక్ష పెడుతోంది. ఎంబీబీఎస్ పూర్తి చేసి ఎంతోమంది అనాథ పిల్లలకు, పేదలకు సేవలు చేయాలనుకుంటున్నాడు. అలాగే సొంత తల్లిదండ్రుల తనను కాచుకున్న బాబాయిలు, చిన్నమ్మలకు అండగా ఉండాలని మిస్సయించుకున్నాడు. కానీ కడుపు పేదరికం కారణంగా గవర్నమెంట్ కోట ఫీజు కట్టుకునే ఆర్థిక స్థోమత కూడా లేక ఇబ్బంది పడుతున్నాడు. ప్రస్తుతం ట్యూషన్ ఫీజు కింద రూ.25 వేలు, హాస్టల్ ఖర్చుల నిమిత్తం రూ.25వేలు ఉంటే ఇతని చదువు ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు సాగుతుంది. రేపటి లోగా (సోమవారం సాయంత్రం 4 గంటల లోపు) అందుకే వారి కుటుంబ సభ్యులు దాతలు సహకరించి అతని చదువును ముందుకు సాగేలా సాయం చేయాలని కోరుతున్నారు. సాయం చేయాలనుకునేవారు

+91 91005 18302 ఫోన్ పే చేయగలరు. నిజంగా ఈ యువకుడికి సాయం చేస్తే సమాజానికి ఒక డాక్టర్ ని అందించిన వారం అవుతాం. దాతలు తమ సహకారాన్ని అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733